క్లుప్తంగా

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

కరప: మండల పరిధిలో శుక్రవారం నుంచి రెవెన్యూ గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. కరపలో బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజల నుంచి రెవెన్యూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించనున్నట్టు తెలిపారు. ఈనెల 13న నడకుదురులో, 16న గురజనాపల్లిలో, 17న పెనుగుదురు, 18న గొర్రిపూడి, 19న పెద్దాపురప్పాడు, 20న వేములవాడ, 21న కొంగోడు, పాతర్లగడ్డ గ్రామాల్లో, 23న యండమూరు, 24న వేళంగి, 26న కూరాడ, 27న సిరిపురం, జి.భావారం గ్రామాల్లో, 29న చినమామిడాడ, వాకాడ గ్రామాల్లో, జనవరి 2న కరపలో, 3న కొరిపల్లి, జెడ్.భావారం గ్రామాల్లో, 4న అరట్లకట్ట గ్రామంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తహసీల్దార్ తెలిపారు.

సీతారామస్వామికి ప్రత్యేక పూజలు



భగవద్గీత పారాయణ చేస్తున్న శ్రీరామ భక్త సమాజం సభ్యులు

బోట్‌క్లబ్: మోక్ష ఏకాదశి సందర్భంగా స్థానిక మెయిన్‌రోడ్డులోని సీతారామస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ భక్త సమాజం ఆధ్వర్యంలో భగవద్గీత సామూహిక పారాయణ నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

భలే వాడేస్తున్నారు సార్!

- యథేచ్ఛగా ఫుట్‌పాత్‌ల వినియోగం
- ఇబ్బంది పడుతున్న పాదచారులు
- తప్పని పరిస్థితుల్లో వాహనాల మధ్యే నడక
- ప్రశ్నించే అధికారులు కరువు

బోట్‌క్లబ్: పాదచారుల సౌకర్యం కోసం రహదారులకు ఇరువైపులా కార్పొరేషన్ అధికారులు విశాలవంతమైన ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేశారు. ఎంతో దూరదృష్టితో ఏర్పాటు చేసిన ఈ మార్గాలపై సమీపంలో ఉండే స్థానికులు, వ్యాపారులు సొంత అవసరాలకు యథేచ్ఛగా వినియోగిస్తూ అవరోధాలు కలగజేస్తున్నారు. ఫుట్‌పాత్‌లకు పక్కగా ఉండే దుకాణాల యజమానులు, కొత్తగా ఇళ్లు నిర్మించుకొనేవారు ఆయా ఫుట్‌పాత్‌లపైనే సరకు వేస్తూ సమస్యలకు కారణమవుతున్నారు. దీంతో పాదచారులకు అవస్థలు తప్పడం లేదు. స్మార్ట్‌సిటీగా కాకినాడ ఎంపిక కావడంతో స్థానిక సర్పవరం జంక్షన్ నుంచి జగన్నాథపురం వరకూ వేలాది కోట్ల రూపాయలతో రెండు పక్కలా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన విశాలమైన ఫుట్‌పాత్‌లు నిర్మించారు కార్పొరేషన్ అధికారులు. ఇక్కడ వరకూ బాగానే ఉన్నా రోడ్డుకు రెండు పక్కలా ఉన్న వ్యాపారులు తమ వ్యాపార కార్యకలాపాలు విస్తరించేందుకు ప్రస్తుతం వాటిని ఎంచక్కా వినియోగించుకుంటున్నారు. పాదచారులు నడిచివెళ్లేందుకు కూడా చిన్న జాగా లేకుండా పూర్తిగా ఆయా ఆక్రమించి వినియోగించుకుంటున్నారు. గతి లేక పాదచారులు నడిరోడ్డు పక్క నుంచి వాహనాలు రద్దీగా వెళ్తున్నా ప్రమాదకరమైన పరిస్థితుల్లో నడుచుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పోనీ ఇవన్నీ అధికారులు తెలియకుండా ఎక్కడో మూలన ఉన్న రహదారిపై అనుకుంటే పొరపడినట్లే. ప్రధాన రహదారుల్లోనే ఈ తతంగమంతా సాగుతోంది. అయినప్పటికీ అటు కార్పొరేషన్ అధికారులు కానీ, ట్రాఫిక్ సిబ్బంది కానీ వ్యాపారులు జోలికి వెళ్లకపోవడం గమనార్హం.



స్థానిక బ్రహ్మకుమారి ఆశ్రమం పక్కనే ఫుట్‌పాత్‌పై నెల రోజుల కిందట వేసిన ఇసుక

ఫుట్‌పాత్‌లపైనే పార్కింగ్

రోడ్డు పక్కనే వ్యాపారాలు చేసుకునే వారు సైతం వారి వాహనాలను ఫుట్‌పాత్‌లపై పెట్టేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ వాహనాలు అక్కడే పార్క్ చేసి వదిలివేయడంతో పాదచారులకు నిత్యం అవస్థలు తప్పడం లేదు. అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌లపై వాహనాలు పార్క్ చేయకుండా చర్యలు తీసుకోవాలని పాదచారులు కోరుతున్నారు.



ఫుట్‌పాత్‌పై బైక్‌ల పార్కింగ్

ఫుట్‌పాత్ మొత్తం మూసివేసి

స్థానిక సర్పవరం జంక్షన్ నుంచి నాగమల్లితోట జంక్షన్ వరకూ ఉన్న ఫుట్ పాత్‌లపై వ్యాపారుల ఆక్రమణలు మరీ విపరీతంగా సాగుతున్నాయి. ఇక్కడ హోటళ్ల యజమానులు, బైక్ షోరూమ్‌లు ఉండడంతో ఆయా ప్రాంతాల్లో వారి వ్యాపారాలు చేసుకొనేందుకు వీలుగా ఫుట్‌పాత్‌లను వినియోగించుకొంటున్నారు. పాదచారులు నడిచి వెళ్లేందుకు అసలు జాగా లేకుండా పూర్తిగా ఆక్రమించుకుని వ్యాపారం సాగిస్తున్నారు. ఫుట్‌పాత్‌ను ఆనుకుని ఎవరైనా ఇళ్లు నిర్మించుకుంటున్న సందర్భంలో సైతం భవన నిర్మాణ సామగ్రిని బయటే వేసేసి పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నారు. ఇసుక, ఇటుక, కంకర వంటి మెటీరియల్ పూర్తిగా నెలల తరబడి అలా వదిలేస్తూ ఉండడంతో అటుగా వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా..

ఫుట్‌పాత్‌లు ఆక్రమించుకుని వ్యాపారాలు చేయడం వల్ల పాదచారులు రోడ్డు పక్కనే వారి గమ్యస్థానాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోంది. దీంతో వాహనాల రద్దీ మధ్య నుంచే ప్రధాన రహదారి మీదుగా పాదచారులు వెళ్లాల్సి వస్తోంది. ఈ సందర్భంగా వారు ప్రమాదాల బారిన పడుతున్నారు.

కేంద్రానికి కేరళపై వివక్ష తగదు



ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

కాకినాడ సిటీ: కేంద్రం నుంచి కేరళకు రావాల్సిన వాటాతో పాటు వాయినాడ్ వరద సహాయం అందించకుండా చూపుతున్న వివక్షకు నిరసనగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ వద్ద రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జీ, ఏఐటీయూసీ నాయకులు తోకల ప్రసాద్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు, జేవీవీ నాయకులు డాక్టర్ సూర్యనారాయణ, ఐద్వా రాష్ట్ర నాయకురాలు సిహెచ్ రమణిలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుమలశెటి నాగేశ్వరరావు, గుర్రాల అప్పారెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం రాజశేఖర్, వల్లు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాలుని కల్యాణం



స్వామి, అమ్మవార్లకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కరప: స్థానిక విష్ణ్వాలయంలో బుధవారం రాత్రి రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. మార్గశిర శుద్ధ ఏకాదశి సందర్భంగా ఈ కల్యాణం నిర్వహించారు. అలాగే భోగిరోజున గోదాదేవి కల్యాణం చేస్తారు. ఈ రెండు కల్యాణాలను అవివాహితులు తిలకిస్తే వివాహం త్వరగా అవుతుందని అర్చకుడు పెద్దింటి అనంతాచార్యులు తెలిపారు. కరప పరిసర గ్రామాల నుంచి భక్తులు, అవివాహితులు అధికసంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రసాదాలను స్వీకరించారు.

సమాచారం

పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల	0884-2379480
జేఎన్‌టీయూ కళాశాల	0884-23800823
జిల్లా ఉపాధి కార్యాలయం	0884-2373270
ఐటీఐ కళాశాల	0884-2348182
ఏయూ దూరవిద్యాకేంద్ర	0884-2383788
జిల్లా రవాణాశాఖాధికారి	9154294104
జిల్లా విద్యాశాఖాధికారి	9849909104
స్కిల్ డవలప్‌మెంట్ కార్యాలయం	8500885866

ద్వారంపూడిపై అనుచిత వ్యాఖ్యలు తగవు

కాకినాడ: అధికారం ఉందన్న అహంకారంతో టీడీపీ నగరాధ్యక్షుడు మల్లిపూడి వీరు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్ సీపీ కాకినాడ యుజవన విభాగం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ ఎంజీకే కిశోర్ విమర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. గడచిన ఆరు నెలల్లో వీరు దౌర్జన్యాలపై వీడియోను ప్రదర్శించారు. కిశోర్ మాట్లాడుతూ వీరు విద్యార్థి దశ నుంచే నేర చరిత్ర కలిగి రౌడీయిజం చేస్తున్నారని, రాజకీయాల్లోకి వచ్చాక కూడా అదే ఒరవడి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. జ్యోతుల మార్కెట్ వద్ద ముస్లిం కుటుంబానికి చెందిన దుకాణాన్ని దౌర్జన్యంగా ఖాళీ చేయించడం, నగరంలో పైడావారి ఆస్తులను ఆక్రమించడం, దీపావళి బాణసంచా దుకాణాల కోసం రోడ్డెక్కి దీక్షలు చేయడం వంటి ఘటనలు అతని నైజాన్ని తెలియజేస్తున్నాయన్నారు. ఇలాంటి నేర చరిత్ర కలిగిన వీరుకు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిని విమర్శించే అర్హత లేదని, స్థాయిని మరిచి మాట్లాడితే సహించేది లేదన్నారు. విద్యాసాగర్ మాట్లాడుతూ టీ డీఆర్ బాండ్లతో ఐదు ఎకరాల స్థలాన్ని ప్రజల అవసరాల కోసం పారదర్శకంగా సేకరిస్తే దానికి కూడా అవినీతిని అంటగడుతున్నారన్నారు. బాండ్ల జారీలో నగరపాలకసంస్థ, ప్రజలపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదన్నారు. వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ స్థలాల కబ్జా యత్నాలు చేస్తున్న టీడీపీ నాయకుడు తుమ్మల రమేష్‌పై జిల్లా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు. అభివృద్ధి చేయలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకే తరచూ టీడీఆర్ బాండ్ల అంశాన్ని బయటకు తెస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ రోకళ్ల సత్యనారాయణ, అజ్జు తదితరులు ఉన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంజీకే కిశోర్, సుంకర విద్యాసాగర్

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాకినాడ రూరల్: కాకినాడ డిస్ట్రిబ్యూషన్ లైన్ (డి-4) పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.ఉదయ్‌భాస్కర్ పేర్కొన్నారు. 33/11 కేవీ శశికాంత్‌నగర్ విద్యుత్ స్టేషన్ పరిధిలోని కృష్ణానగర్ బ్యాంక్‌కాలనీ, దుర్గా విద్యుత్ నగర్, తోట సుబ్బారావునగర్, సీటీఓ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, వైద్యనగర్, చాకో గార్డెన్స్, నూకాలమ్మ గుడి ఏరియా, హెచ్‌పీ గ్యాస్ కంపెనీ, ఆశ్రమ స్కూల్ ఎదురుగా, ఆర్ఆర్ నగర్, శశికాంత్ నగర్, త్యాగరాజు నగర్, సౌజన్య నగర్, ప్రాంతాలలో సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	డేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష్ణ	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్సెట్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంపీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

గంజాయితో ఇద్దరి అరెస్టు

కాకినాడ రూరల్: తిమ్మాపురం గ్రామ పరిధిలో కాదంబరి లే అవుట్ వద్ద గంజాయితో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి నాలుగున్న కిలోల సరుకు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కాదంబరి లే అవుట్ వద్ద బుధవారం అనుమానాస్పదంగా సంచరిస్తున్న పెద్దాపురం కొత్తపేటకు చెందిన బొట్టా నాగబాబు, వాలుతిమ్మాపురం అపార్టుమెంట్‌కు చెందిన వనపర్తి రాజేష్‌లను పట్టుకుని గంజాయితో అరెస్టు చేశామన్నారు. వారిలో నాగబాబు పలు కేసులో నిందితుడుగా ఉన్నాడన్నారు. డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వోల సమక్షంలో నిందితులను అరెస్టు చేశామన్నారు. సీఐ చైతన్య కృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారని, మరో ఇద్దరు నిందితులు పరారైనట్టు తెలిపారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజినల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం స్కూల్ జోనల్ ఇన్‌చార్జ్ గోవిందరాజులు

బోట్‌క్లబ్: రామచంద్రపురంలో ఏటా నిర్వహించే రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో భాష్యం విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో 70 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో భాష్యం శాంతినగర్ విద్యార్థి ఎం.కార్తిక్, కె.స్టీఫెన్ ప్రథమ బహుమతి సాధించారు. వారిని భాష్యం స్కూల్స్ జోనల్ ఇన్‌చార్జి గోవిందరాజులు తదితరులు బుధవారం అభినందించారు.

విద్యార్థికి సైకిల్ బహూకరణ



విద్యార్థికి సైకిల్ అందిస్తున్న తలాటం హరీష్

బోట్‌క్లబ్: కరప గ్రామానికి చెందిన పెంకే రవివర్మ అనే విద్యార్థికి సానా సతీష్‌బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ బుధవారం సైకిల్ బహూకరించారు. స్థానిక శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో పోలీసు శిక్షణ పొందుతున్న అతడికి రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని ఆ గ్రామ మాజీ సర్పంచ్ వినతి మేరకు ఈ సైకిల్‌ను అందజేసినట్టు హరీష్ తెలిపారు.

నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

కరప: మండల పరిధిలోని 9 నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అరట్లకట్ట, కరప, పెనుగుదురు, గొర్రిపూడి, పెద్దాపురప్పాడు, యండమూరు, సిరిపురం, వేళంగి, వేములవాడ నీటిసంఘాలు ఉన్నాయన్నారు. ఈ నెల 14వ తేదీన ఒక్కొక్క నీటి సంఘం పరిధిలో 12 మంది డైరెక్టర్లను (టీసీలు) రైతులు ఎన్నుకుంటారని, వారు నీటి సంఘం అధ్యక్షులను ఎన్నుకుంటారన్నారు. వారంతా కలిపి ఎన్నికల అధికారి సమక్షంలో కరప డీసీ చైర్మన్‌ను ఎన్నుకుంటారన్నారు. ఒక్కొక్క నీటి సంఘం పరిధిలో ఈనెల 14వ తేదీన ఉదయం 8 గంటలకు టెరిటోరియల్ నియోజకవర్గపరిధిలో సభ్యులతో సమావేశం నిర్వహిస్తారు. 9 గంటలు దాటితే సభ్యులను సమావేశానికి రానీయరు. 9 నుంచి 9.15 గంటల మధ్యలో టీసీ పరిధిలోని సభ్యులకు ఎన్నికల నియమావళి వివరిస్తారు. 9.15 నుంచి 9.45 గంటల మధ్య డైరెక్టర్లను చేతులు ఎత్తే పద్ధతిలో కానీ, ఓటింగ్ పద్ధతిలో కానీ ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. 9.45 నుంచి 10.15 గంటల మధ్యలో టీసీ డైరెక్టర్ల నుంచి నామినేషన్ల స్వీకరణ, 10.15 నుంచి 10.30 గంటల మధ్య పరిశీలన, 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టీసీ సభ్యులు నిర్ణయించిన ప్రకారం ఎన్నిక నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఓటింగ్ స్లిప్పులను లెక్కించి టీసీల వారీగా డైరెక్టర్లను ప్రకటిస్తారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక నిర్వహిస్తారు. 9 నీటి సంఘాల పరిధిలో పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నీటి సంఘాల నోటిఫికేషన్‌ను నోటీసు బోర్డులో ప్రదర్శించారు.



పెనుగుదురు స్కూలులో నోటిఫికేషన్‌ను ప్రదర్శిస్తున్న అధికారులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బోట్‌క్లబ్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కాకినాడ రెప్కో బ్యాంకు చీఫ్ మేనేజర్ డి.దస్తగిరి అన్నారు. బ్యాంకు 56వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక మెక్లారిన్ స్కూల్‌లో మొక్కలు నాటారు. నేడు సమాజంలో నానాటికీ పెరుగుతున్న కాలుష్యం నుంచి మనకు రక్షణ కావాలంటే మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. రెప్కో 56వ డిపాజిట్ పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ పథకం 560 రోజుల కాల పరిమితి గల డిపాజిట్లకు 8.25 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్లకు 8.75 వడ్డీ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



మెక్లారిన్ స్కూల్‌లో మొక్కలు నాటుతున్న రెప్కో బ్యాంకు చీఫ్ మేనేజర్ దస్తగిరి

రిజిస్ట్రేషన్ శాఖలో అధికారులు ఫోన్ నెంబర్లు..

కాకినాడ జిల్లా పరిధిలో:ఉమ్మడి జిల్లా అధికారులు, కాకినాడ జిల్లా సబ్‌రిజిస్ట్రార్లు....

ఉమ్మడి జిల్లా డీఐజీ	బి.శివరామ్	(7093921397)
ఉమ్మడి జిల్లా మార్కెట్ అండ్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్	జె.జయలక్ష్మి	(7093921417)
కాకినాడ జిల్లా రిజిస్ట్రార్	కె.ఆనందరావు	(7093921399)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1	ఆర్.వి .రామారావు	(7093921405)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-2	పి.ఎస్.వి.ఎస్.ఎస్.వీరభద్రరావు	(7093921406)
సర్పవరం సబ్‌రిజిస్ట్రార్	వి.శ్రీనివాస్	(7093921413)
జగ్గంపేట సబ్‌రిజిస్ట్రార్	సీహెచ్.రమేష్‌బాబు	(7093921404)
పెద్దాపురం సబ్‌రిజిస్ట్రార్	పి.విజయలక్ష్మి	(7093921408)
పత్తిపాడు సబ్‌రిజిస్ట్రార్	వి.వి.డెనియల్	(7093921410)
సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్	బి.వి.వి సత్యనారాయణ	(7093921412)
పిఠాపురం సబ్‌రిజిస్ట్రార్	వి.రమాదేవి	(7093921409)
తాళ్లరేవు సబ్‌రిజిస్ట్రార్	పి.శారద	(7093921415)
తుని సబ్‌రిజిస్ట్రార్	టి.సుబ్బారెడ్డి	(7093921416)
కాకినాడ డీఐజీ కార్యాలయంకు సబ్‌రిజిస్ట్రార్	ఆర్.శ్రీనివాసరావు	(7093921398)
కాకినాడ మార్కెట్ అండ్ ఆడిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.శ్రీనివాస్	(9848453534)
కాకినాడ చిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.సునందశ్రీ	(7093921400)

కాకినాడ రూరల్ మండల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎంపీడీఓ	పసుపులేటి సతీష్	98481 83847
ఎంపీపీ	బందిలి వీరీష	88977 14834


గ్రామం	ప్రత్యేక అధికారి/సర్పంచ్		కార్యదర్శి	
రమణయ్యపేట	కేఎస్ వరప్రసాద్	91544 09525	జె.నరసింహారావు	98483 33678
వాకలపూడి	కేఎస్ వరప్రసాద్	91544 09525	పి.పాండురంగారావు	98857 63592
వలసపాకల	జి.శ్రీనివాసరావు		ఆర్ఎస్ఎన్ మూర్తి	94404 11936
ఇంద్రపాలెం	ఎన్ఎస్ఆర్ ఆంజనేయులు	94921 60499	ఎం.శివప్రసాద్	98497 48720
చీడిగ	పసుపులేటి సతీష్	98481 83847	బి.గోవిందరాజులు	99599 94646
తూరంగి	జి.శ్రీనివాసరావు	77022 99660	జేవీ రమణమ్మ	99516 72981
గంగనాపల్లి	గీసాల మహాలక్ష్మి	91606 99909	కత్రి శ్రీనివాసరావు	99495 63418
కొవ్వాడ	కోటిపల్లి ఉమ	99660 97456	జి.చిరంజీవి	99127 77608
కొవ్వూరు	పిల్లి చక్రరావు	98483 98161	ముత్యాల వరలక్ష్మి	98496 52455
నేమాం	రామదేవు సూర్యప్రకాశరావు	97053 89099	ఎల్‌వీఎల్ దేవి	99086 74433
పండూరు	వలవల అమ్మాజీ	98487 54599	ఎం.రామమోహన్‌చౌదరి	93918 30892
పి.వెంకటాపురం	పెంకే లక్ష్మి	99089 09820	ఎండీ స్వస్థల షరీఫ్	89770 61120
పెనుమర్తి	పెంకే ఆనందకుమార్	78935 76090	చిక్కాల వెంకటరమణ	79931 12114
రేపూరు	నక్కా వీరన్న	99482 91614	కె.విజయ ఝాన్సీ	83175 22877
సర్పవరం	శీలం నాగేశ్వరరావు	98487 43953	పి.శ్రీనివాస్	98666 89968
సూర్యరావుపేట	సూరాడ చిన్నీ	99126 71919	ఎల్‌వీఎల్ దేవి	63035 74042
తమ్మవరం	గొల్లపల్లి రామస్వామి	98499 98334	బి.రాజేంద్రకుమార్	80088 15021
తిమ్మాపురం	బీవీవీ సత్యనారాయణ	98484 43334	ఎస్.నాగఫణిబాబు	99086 74433

కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్లు

ట్రైన్ నం.	స్టేషన్	గమ్య స్థానం	వెళ్లే సమయం	వచ్చే సమయం
17258	కాకినాడ పోర్టు	విజయవాడ (డైలీ మెము)	04.20	23.03
17267	కాకినాడ పోర్టు	విశాఖపట్నం (డైలీ మెము)	04.45	21.28
12755	కాకినాడ పోర్టు	భావనగర్ (భావనగర్)గురు	05.50	16.48
17206	కాకినాడ పోర్టు	సాయినగర్ (షిర్డీ) సోమ, బుధ, శని	06.10	18.55
17221	కాకినాడ పోర్టు	లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) బుధ, శని	09.10	13.43
17655	కాకినాడ పోర్టు	పుదుచ్చేరి (సర్కార్) ఆది, బుధ, గురు	14.40	09.10
17644	కాకినాడ టౌన్	చెంగల్‌పట్టు (సర్కార్) సోమ, మంగళ, శుక్ర, శని	14.40	09.10
17250	కాకినాడ టౌన్	తిరుపతి డైలీ	15.15	11.45
17210	కాకినాడ టౌన్	బెంగళూరు (శేషాద్రి) డైలీ	17.25	06.45
12737	కాకినాడ పోర్టు	లింగంపల్లి (గౌతమి) డైలీ	19.20	06.58
07445	కాకినాడ టౌన్	లింగంపల్లి (స్పెషల్)సోమ బుధ, శుక్ర	20.10	07.10

విశ్వజ్ఞాన నిధి భగవద్గీత

బోట్‌క్లబ్: మన జీవన ప్రమాణాలు సరైన మార్గంలో పయనించాలంటే ప్రతి ఒక్కరూ భగవద్గీత విశిష్టతను తెలుసుకుని నిత్యం పారాయణ చేయాలని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అడ్డాల సత్యనారాయణ అన్నారు. స్థానిక సత్యడెంటల్ క్లినిక్‌లో బుధవారం గీతా జయంతి సందర్భంగా పలువురు వైద్యులకు, ప్రజలకు భగవద్గీత పంపిణీ చేశారు. యుద్ధభూమిలో అర్జునుడు తన వాళ్లను, రక్త సంబంధీకులను చూసి యుద్ధం చేయలేనని, తన గురువు, సోదరుల మీద బాణాలు వేయలేనని చెప్పి ఆయుధాలను వదిలేస్తే అప్పుడు శ్రీకృష్ణుడు తన విశ్వరూపం చూపి అర్జునుడికి కర్తవ్య బోధ చేశారన్నారు. గీతలోని సారం పాటిస్తే మనిషి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగవచ్చని, మనిషి తన జీవితంలో ఎలా నడుచుకోవాలో ఆ పరమాత్ముడే స్వయంగా గీతలో చెప్పారన్నారు. కార్యక్రమంలో దంత వైద్యులు నాగేంద్ర, సాయి కార్తిక్, స్వరూప్, పద్మావతి, చైతన్య పాల్గొన్నారు.



భగవద్గీతను పంపిణీ చేస్తున్న అడ్డాల సత్యనారాయణ